
# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

https://epaper.telanganaveena.com/

DYNAMIC 5:00PM

ఆదివారం /24.03.2024




తెలంగాణవీణ,హైదరాబాద్

ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ అవార్డు గ్రహీతలు అందె భాస్కర్( డప్పు వాయిద్యం), పేరిణి రాజ్ కుమార్ నాయక్ ( పేరిణి నృత్యం). అవార్డు గ్రహీతలను అభినందించిన ముఖ్యమంత్రి



తెలంగాణవీణ,హైదరాబాద్

రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీత రచయిత అందెశ్రీ దంపతులను జూబ్లీహిల్స్ నివాసంలో సన్మానించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి దంపతులు

# రైతుల కష్టాలు విన్న మాజీ మంత్రి హరీశ్ రావు




తెలంగాణవీణ,జనగామ

- రైతుకు వెంటనే ఎకరానికి 25 వేల నష్ట పరిహారం ప్రభుత్వం చెల్లించాలి
- గేట్లు తెరవాల్సింది రాజకీయ పార్టీల కోసం కాదు. రైతు కోసం గేట్లు తెరువు. సీఎం, మంత్రులు హైదరాబాద్‌లో రాజకీయాలు మాని వ్యవసాయ క్షేత్రాలకు వచ్చి రైతులకు ఆత్మవిశ్వాసం కల్పించండి.
- ముఖ్యమంత్రి మా ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకోవడానికి వాళ్లింటికి వెళ్తున్నాడు.
- రైతులు చచ్చిపోతుంటే మాత్రం పరామర్శించడానికి వెళ్లడం లేదు. ధైర్యం చెప్పడం లేదు.
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో 180 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు.

జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలోని దేవరుప్పల మండలం చింతాబాయి తండాలో మాజీ మంత్రి హరీశ్ రావు పర్యటించి రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. కాలువల్లో నీళ్లు రాక బోర్లకు నీళ్లు అందడం లేదని, పంటలు ఎండిపోతున్నాయని రైతులు హరీశ్ రావు తో ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్లు లేక ఎండిపోయిన పంటలను చూపి కన్నీళ్లు పెట్టుకున్నారు. మూడు నెలల్లో శివశంకర్ అనే రైతు 6 బోర్లు, సత్యమ్మ 4 బోర్లు, నర్సింహ 3 బోర్లు, జంకు 9 బోర్లు, లక్ష్మి 6 బోర్లు, విజయ 4 బోర్లు వేసినా నీళ్లు పడలేదని వివరించి తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న రైతులు. ఒక్క రూపాయి కట్టొద్దు

తెలంగాణవీణ,హైదరాబాద్



బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న రైతులు..ఒక్క రూపాయి కట్టొద్దు అంటూ ట్వీట్ చేశారు మాజీ మంత్రి కేటీఆర్. ఇప్పటికే రైతు బంధు రావడం లేదని రైతులు ఆందోళన చెందుతుంటే..బ్యాంక్ అధికారులు.. రైతులకు బిగ్ షాక్ ఇచ్చారు.

ఇప్పటి వరకు తీసుకున్న లోన్లు కట్టాలని రైతులకు లీగల్ నోటీసులు పంపుతున్నాయి బ్యాంకులు. దీంతో గందరగోళానికి లోనవుతున్నారు రైతులు. అయితే.. దీనిపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. బ్యాంకుల్లో రుణాలున్న రైతులెవ్వరూ రూపాయి కట్టొద్దని కోరారు. డిసెంబర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే డిసెంబర్ 9 నాడు రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తాం....ఇప్పటివరకు లోన్ తీసుకోనోళ్లు పోయి తెచ్చుకోండి. తీసుకున్నోళ్లకు మా ప్రభుత్వం రుణమాఫీ చేశాక బ్యాంకోళ్లు మళ్లీ లోన్లు ఇస్తరు అని రేవంత్ రెడ్డి చెప్పినట్లు గుర్తు చేశారు కేటీఆర్. కానీ నేడు...పంట రుణాలపై కాంగ్రెస్ సర్కారు మౌనంగా ఉందని.... రైతన్నలకు లీగల్ నోటీసులు పంపిస్తోందని ఆగ్రహించారు. ఇంత మోసం, పచ్చి దగా, నయవంచన ఎక్కడా ఉండదని మండిపడ్డారు.

# BRS మాజీ ఎంపీ సంతోష్ రావు పై కేసు నమోదు



తెలంగాణవీణ,హైదరాబాద్

పార్లమెంట్ ఎన్నికల వేళ బీఆర్ఎస్ కి దెబ్బ మీద దెబ్బ పడుతుంది. కొంత మంది నేతలు అధికార కాంగ్రెస్ లో చేరుతున్న విషయం తెలిసిందే. ఇక ఇదే సమయంలో ఇటీవలే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూతురు ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఇప్పటికే వారం రోజుల పాటు ఈడీ కస్టడీలోనే ఉంది. ఈనెల 26 వరకు కూడా ఈడీ కస్టడీలోనే ఉండనుంది.లిక్కర్ కేసు నుంచి కోలుకోక ముందే తాజాగా బీఆర్ఎస్ కీలక నేత మరో వివాదంలో చిక్కుకున్నారు. మాజీ ఎంపీ సంతోష్ పై బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 14లో ఫోర్జరీ డాక్యుమెంట్లతో భూమిని కబ్జా చేశారని నవయుగ కంపెనీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ లో సంతోష్ రావు పై ఎఫ్ఐఆర్ నమోదు అయింది. ఇప్పటికే బీఆర్ఎస్ 16 పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇద్దరు అదనపు ఎస్పీలకు 14 రోజుల రిమాండ్

తెలంగాణవీణ,హైదరాబాద్





తెలంగాణలో ప్రకంపనలు సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎస్ఐబీ అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నలకు నాంపల్లి కోర్టు న్యాయమూర్తి 14 రోజుల పాటు రిమాండ్ విధించారు. అయితే ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇద్దరు అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నలను శనివారం అర్ధరాత్రి పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఇవాళ ఉదయమే వారిద్దరికీ గాంధీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి కోర్టులో హాజరుపరిచారు. ఈ క్రమంలో వీరికి కోర్టు 14 రోజుల విధించింది. దీంతో, పంజాగుట్ట పోలీసులు వీరిని చంచల్ గూడ జైలుకు తరలించారు. విచ్చలవిడిగా ఫోన్ ట్యాపింగ్ లకు పాల్పడిన వ్యవహారంలో ప్రణీత్ తోపాటు వీరిద్దరి పాత్రను గుర్తించిన దర్యాప్తు అధికారులు వారిని అరెస్ట్ చేశారు. రాజకీయ ప్రముఖుల, వ్యాపారుల ఫోన్లను ట్యాప్ చేయడంలో వీరిద్దరి ప్రమేయం గురించి కీలకాధారాలను సేకరించే పనిలో దర్యాప్తు బృందం నిమగ్నమైంది. భుజంగరావు ఎన్నికల ముందు వరకు పొలిటికల్ ఇంటెలిజెన్స్ విభాగంలో, తిరుపతన్న ఎస్ఐబీలో అదనపు ఎస్పీగా విధులు నిర్వర్తించారు.

# ఆర్టీసీ బస్సులో రూ.16 లక్షల నగదు.. సీజ్ చేసిన అధికారులు



తెలంగాణవీణ,రంగారెడ్డి

ఎన్నికల్లో డబ్బు ప్రభావానికి అడ్డుకట్ట వేయాలని కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రాలకు కీలక ఆదేశాలు జారీ చేసిన విషయం. బ్యాంకుల నుంచి రూ.లక్ష దాటిన లావాదేవీలపై నిఘా ఉంచాలని రాష్ట్రాలకు ఈసీ లేఖ రాసిన విషయం తెలిసిందే. అయితే వీటిపై తెలంగాణ పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ఈనేపథ్యంలో.. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ సమీపం లోని రాయికల్ టోల్ ప్లాజా వద్ద రాత్రి పోలీసులు చేసిన తనిఖీలు చేపట్టారు. ఓ ఆర్టీసీ బస్సులో తనిఖీలు నిర్వహించగా అందులో ఎలాంటి ఆధారాలు లేకుండా నగదు తో పాటు వెండి తరలిస్తున్నట్లు గుర్తించారు. వాటిని వెంటనే సీజ్ చేశారు. TS 08 Z 0098 వనపర్తి నుండి హైదరాబాద్ బస్సులో జయదేవ్ అనే యువకుడి వద్ద 16 లక్షల 50వేల నగదు, ఐదున్నర కిలోల వెండి తరలిస్తుండటంతో అధికారులు పట్టుకున్నారు. అయితే వాటికి సంబందించిన ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో సీజ్ చేసి ఐటీ అధికారులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

# ఫుట్ పాత్ పైకి దూసుకొని వచ్చిన బస్సు.. సీసీ ఫుటేజ్ దృశ్యాలు





తెలంగాణవీణ,రంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. అతివేగంగా నడుపుతూ అర్ధరాత్రి ఫుట్ పాత్ పైకి నుంచి డాబావైపు ప్రైవేటు బస్సు దూసుకొని వచ్చింది. అయితే అక్కడ వున్న వ్యక్తిపైకి దూసుకురావడంతో.. ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. బస్సు దూసుకుని రావడంతో డాబాలో వున్న కస్టమర్లు పరుగులుతీసారు. ఎదురుగా వుస్తున్న బస్సును డాబా వద్ద నిలబడి వున్న వ్యక్తి గమనించడంతో ప్రమాదం తప్పింది. బస్సులు దూసుకుని ఫుట్ పాత్ వైపు ఉంచి డాబావైపు దూసుకువస్తుండటంతో ఒక వ్యక్తి మిగతావారికి అక్కడి నుంచి పక్కకు రావాలని కేకలు వేయడంతో అందరూ పరుగులు పెట్టి ప్రాణాలు కాపాడుకున్నారు. అయితే ఈ ఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. డాబా యాజమాన్యం పోలీసులుకు సమాచారం అందించారు.

# ౨ నేరాలకు రిఫరీ శిక్షలకు గురైన KKR ఆటగాడు.. భారీగా ఫైన్..!

తెలంగాణవీణ,క్రీడలు




శనివారం రాత్రి జరిగిన కోల్కత్తా నైట్ రైడర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య ఉత్కంఠ పోరు సాగింది. చివరి వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్ లో చివరి ఓవర్లో విజయం కోల్కత్తా నైట్ రైడర్స్ వైపు నిలిచింది. ఈ మ్యాచ్ లో కోల్కత్తా నైట్ రైడర్స్ బౌలర్ హర్షిత్ రానా మూడు వికెట్లు పడగొట్టి మ్యాచ్ ను గెలిపించడానికి కారణమయ్యాడు. చివరి ఓవర్లో 6 బంతులకు 13 పరుగులు సన్‌రైజర్స్ జట్టుకు అవసరమవ్వగా దానిని డిపెండ్ చేసి కలకత్తాకు విజయాన్ని అందించాడు.అయితే ఇదే సమయంలో హర్షిత్ రానా చేసిన రెండు తప్పుల కారణంగా భారీ జరిమానాకు గురయ్యాడు. అతడు ఐపిఎల్ ప్రవర్తన నియమాలని ఉల్లంఘించిన కారణంగా అతని మ్యాచ్లో 60 శాతం జరిమానాలను వేధించారు. ఐపీఎల్ పరివర్తన నియమాలను అనుసరించి ఆర్టికల్ 2.5 ప్రకారం 2 నేరాలకు గాను అతని మ్యాచ్ ఫీజులు 10%, 50% జరిమానా విధించబడింది. ఇలా మొత్తం 60 శాతంగా రెండు నేరాలకు గాను రిఫరీ శిక్షలకు గురిచేశాడు. మ్యాచ్ జరుగుతున్న సమయంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ హేమంత్ అగర్వాల్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో అవుట్ అయ్యాడు. యామాంక్ అగర్వాల్ ఇచ్చిన క్యాచ్ ను రింకు సింగ్ ఒడిసి పట్టుకోగా.. హర్షిత్ బ్యాటర్ యామాంక్ అగర్వాల్ వైపు చూస్తూ ఫ్లయింగ్ కిస్ ఇచ్చినట్లుగా సైగ చేశారు. అయితే ఈ చర్యపై బ్యాటర్ యామాంక్ అగర్వాల్ ఏమి మాట్లాడకుండా గ్రౌండ్ నుంచి బయటికి వచ్చాడు. దీంతో ఓ పెద్ద వివాదం జరగలేదని చెప్పవచ్చు. మరోసారి చివరి ఓవర్లలో హెన్రిచ్ క్లాసెన్ తో కూడా ఓసారి గొడవపడ్డాడు. దాంతో అతనికి మ్యాచ్ ఫీజులో కోత తప్పలేదు.